https://teluguislam.net



# దైవప్రవక్తల సిఫారసు

**24వ అంశం:** హజ్రత్ ఆదం (అలైహి), నూహ్ (అలైహి), ఇబ్రాహీమ్ (అలైహి), మూసా (అలైహి) ఇంకా ఈసా (అలైహి) లు ఎంత గొప్పవారయినప్పటికీ ప్రళయదినాన వారు సయితం దైవానికి భయపడి సిఫారసు చేయటానికి వెనుకాడతారు.

గమనిక: 31వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**25వ అంశం:** ప్రళయదినాన హజ్రత్ ఇబ్రాహీమ్ (అలైహి) తన తండ్రి గురించి సిఫారసు చేస్తారు. కాని దేవుడు దాన్ని నిష్కర్షగా త్రోసిపుచ్చుతాడు.

గమనిక: 12వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**26వ అంశం :** హజ్రత్ నూహ్ (అలైహి) తన కన్న కుమారుని గురించి సిఫారసు చేస్తే దేవుడు దాన్ని ఆమోదించలేదు.

గమనిక: 36వ అంశం క్రింద ప్రస్తావించబడిన హదీసు చూడండి.

**27వ అంశం :** హజ్రత్ ఈసా (అలైహి) ప్రళయదినాన దేవుని సన్నిధిలో తన అనుచర సమాజం గురించి కడు వినమ్రతతో, ఎంతో వినయంగా దేవునికి భయపడుతూ సిఫారసు చేస్తారు.

﴿ اِنْ تُعَذِّبْهُمْ فَاِنَّهُمْ عِبَادُكَ وَ اِنْ تَغْفِرْلَهُمْ فَاِنَّكَ اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ○ ﴾ (118:5)

"దేవా! ఇప్పుడు ఒకవేళ నీవు వారిని శిక్షించినట్లయితే (నిన్ను అడ్డుకునే వాడెవడూ లేడు.ఎందుకంటే) వారు నీ దాసులు. ఒకవేళ క్షమించినట్లయితే నీవు శక్తిమంతుడవు, వివేకవంతుడవు." *(సూరె మాయిద:118)*

**28వ అంశం :** కపట విశ్వాసి అయిన అబ్దుల్లాహ్ బిన్ ఉబై మరణించినప్పుడు దైవప్రవక్త (సల్లం) అతని జనాజా నమాజు చేసి అతని గురించి దైవానికి సిఫారసు చేశారు. కాని దేవుడు ఆ సిఫారసును అంగీకరించలేదు.

https://teluguislam.net



عَنْ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ لَمَّا تُوُفِّيَ عَبْدُ اللهِ بْنُ أُبَيٍّ جَاءَ ابْنُهُ عَبْدُ اللهِ بْنُ عَبْدِ اللهِ إِلَى رَسُولِ اللهِ ﷺ فَسَأَلَهُ أَنْ يُعْطِيَهُ قَمِيصَهُ يُكَفِّنُ فِيهِ أَبَاهُ فَأَعْطَاهُ ثُمَّ سَأَلَهُ أَنْ يُصَلِّيَ عَلَيْهِ فَقَامَ رَسُولُ اللهِ ﷺ لِيُصَلِّيَ عَلَيْهِ فَقَامَ عُمَرُ فَأَخَذَ بِثَوْبِ رَسُولِ اللهِ ﷺ فَقَالَ يَا رَسُولَ اللهِ ﷺ أَتُصَلِّي عَلَيْهِ وَقَدْ نَهَاكَ رَبُّكَ أَنْ تُصَلِّيَ عَلَيْهِ فَقَالَ رَسُولُ اللهِ ﷺ ((إِنَّمَا خَيَّرَنِي اللهُ فَقَالَ اسْتَغْفِرْ لَهُمْ أَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ إِنْ تَسْتَغْفِرْ لَهُمْ سَبْعِينَ مَرَّةً وَسَأَزِيدُهُ عَلَى السَّبْعِينَ)) قَالَ إِنَّهُ مُنَافِقٌ قَالَ فَصَلَّى عَلَيْهِ رَسُولُ اللهِ ﷺ فَأَنْزَلَ اللهُ ﴿وَلَا تُصَلِّ عَلَى أَحَدٍ مِنْهُمْ مَاتَ أَبَدًا وَلَا تَقُمْ عَلَى قَبْرِهِ﴾ رَوَاهُ الْبُخَارِيُّ (1)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం : అబ్దుల్లాహ్ బిన్ ఉబై (కపటుల సర్దారు) చనిపోయినప్పుడు అతని కుమారుడు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ఉబై (ఈయన దైవప్రవక్త అనుచరుడు) ప్రవక్త (సల్లం) దగ్గరికి వెళ్ళి తన తండ్రి శవానికి వస్త్ర సంస్కారాలు చేయటానికి తమ చొక్కా ఇవ్వండని విన్నవించుకున్నారు. దైవప్రవక్త (సల్లం) అతని విన్నపాన్ని మన్నించి అతనికి తన చొక్కా ఇచ్చారు. తరువాత అబ్దుల్లాహ్ (రజి) తన తండ్రికి జనాజా నమాజు చేయించమని కోరారు. ఆయన కోరిక ప్రకారం దైవప్రవక్త (సల్లం) జనాజా నమాజ్ చేయించటానికి కూడా బయలుదేరారు.

అప్పుడు హజ్రత్ ఉమర్ (రజి) ఆయన అంగవస్త్రాన్ని పట్టుకొని "దైవప్రవక్తా! అతని జనాజా నమాజ్ చేయవద్దని దేవుడు మిమ్మల్ని వారించాడు కదా! మరలాంటప్పుడు మీరు అతనికి జనాజా నమాజ్ ఎలా చేయిస్తారు?" అంటూ ఆయన్ని ఆపటానికి ప్రయ త్నించారు. దానికి దైవప్రవక్త (సల్లం) "దేవుడు (నన్ను వారించలేదు. వాస్తవానికి ఆయన) నాకు ఈ విషయంలో నిర్ణయాధికారం ఇచ్చాడు. "నీవు అలాంటి ప్రజలను క్షమించవలసినదిగా విజ్ఞాపన చేసినా చేయకపోయినా (ఒకటే); ఒకవేళ నీవు వారిని క్షమించమని డెబ్బైసార్లు విజ్ఞాపన చేసినా అల్లాహ్ వారిని ఎంత మాత్రం క్షమించడు" అని అంటున్నాడు. అందుకని నేను డెబ్బై కన్నా ఎక్కువ సార్లు విజ్ఞాపన చేసుకుంటాను" అన్నారు. అందుకు ఉమర్ "దైవప్రవక్తా! అతను (జీవితాంతం) కపటిగా బతికాడు" అన్నారు. కాని (దైవప్రవక్త (సల్లం) ఆయన మాట వినలేదు.) అబ్దుల్లాహ్ బిన్ ఉబైకు జనాజా నమాజ్ చేయించారు. అప్పుడు దివ్యఖురాన్‌లోని ఈ సూక్తి అవతరించింది.

"ఇక ముందు వారిలో ఎవడైనా మరణిస్తే, అతడి జనాజా నమాజును కూడా నీవు ఎంతమాత్రం చెయ్యకు. ఎన్నడూ అతని సమాధి దగ్గర నిలబడకు". *(సూరె తౌబా:84)*

*(బుఖారీ)*★

---

★ సహీహ్ బుఖారీ వ్యాఖ్యానాల ప్రకరణం